క్లుప్తంగా

వంతెన పరిశీలన



వంతెనను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

బొమ్మనహాళ్: గత ఏడాది అధిక వర్షాలకు హగిరి నది ఉధృతంగా ప్రవహించడంతో గుండ్లపల్లి వద్ద ప్రధాన రహదారిపై తెగిపోయిన వంతెనను ఎమ్మెల్సీ శివరామిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. వంతెనను మరమ్మతు చేయించి ప్రధాన జాతీయ రహదారికి గ్రామం నుంచి లింకు రహదారిలో వాహనాలు రాకపోకలు సాగించేలా చూడాలని గ్రామస్తులు ఎమ్మెల్సీని కోరారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు.

ప్రభుత్వాస్పత్రి తనిఖీ

కళ్యాణదుర్గం రూరల్: స్థానిక ప్రభుత్వాస్పత్రిని ఎంపీ తలారి రంగయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, బాలింత వార్డులను పరిశీలించారు. అనంతరం హాజరు రికార్డును తనిఖీ చేశారు. అదేవిధంగా ఎంపీ నిధులతో నిర్మిస్తున్న బార్ అసోసియేషన్ భవనాన్ని పరిశీలించారు. అక్కడి న్యాయవాదులతో కలిసి భవన నిర్మాణంపై ఆరా తీశారు.

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం

- పేదల ముంగిటకే ప్రభుత్వ పథకాలు
- 'గడప గడప'లో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని మెచ్చిరి గ్రామంలో శుక్రవారం రెండో రోజు సర్పంచ్ ఊలెమ్మతో కలసి విప్ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా పేదల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు గత టీడీపీ హయాంలో ప్రభుత్వ పథకాలు పొందాలంటే జన్మభూమి కమిటీ సిఫారసు లేనిదే సాధ్యపడేది కాదన్నారు. టీడీపీ నాయకులు, వారి అనుచరులు, జన్మభూమి కమిటీ సభ్యులు బాగుపడితే చాలని ఇసుక, మట్టి, నీరు–చెట్టులో గుంతలు తవ్వుకో(టీ), దోచుకో(డీ), పంచుకో(పీ) అని టీడీపీ అర్థాన్నే మార్చారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు, లోకేష్‌కు ప్రజా సంక్షేమం పట్టదన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బోర్‌వెల్ నాగిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బండి శ్రీకాంత్ రెడ్డి, ద్రోణాచలంరెడ్డి, ఊలెప్ప, అంజి, హెచ్.నాగరాజు, మాలెగారి అంజినయ్య, కాలవ నాగరాజు, గోర్ల శ్యామరాజు, జి.నరసింహారెడ్డి , చెన్నారెడ్డి, ఎంపీడీఓ కొండయ్య, పంచాయతీ కార్యదర్శి హేమంత్ రాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

టీడీపీ కాలగర్భంలో కలవడం ఖాయం

రాయదుర్గంటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు అందుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాల దెబ్బకు టీడీపీ కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 31, 32, 24, 12 వార్డుల్లోని బన్నీ మహంకాళి దేవాలయం, శాంతినగర్, ఫైర్ స్టేషన్ ఏరియా, గంటా చర్చి ఏరియాల్లో రూ.46.85 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కౌన్సిలర్లతో కలసి విప్ భూమి పూజ చేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత టీడీపీ హయాంలో రాయదుర్గం పట్టణ అభివృద్ధిని పూర్తిగా విస్మరించడమేకాక అప్పుడు మంత్రిగా ఉన్న కాలవ శ్రీనివాసులు దోపిడీ, అవినీతి, అక్రమాలకు పెద్దపీట వేశారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రజలకు సేవలందిస్తున్నామన్నారు. ప్రజలకు అందుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో టీడీపీ 2024 ఎన్నికల్లో నామరూపాల్లేకుండా పోవడం తథ్యమన్నారు. దగాకోరు చంద్రబాబును నమ్మేస్థితిలో ప్రజలు లేరన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు తాడూరు భాగ్య, దేవరాజు, షబ్బీర్, బండి అజయ్, గోవిందరాజులు, మంజునాథ, పద్మజ, శ్రీనివాసరెడ్డి, ఫకృద్దీన్, కో ఆప్షన్ సభ్యుడు నజీర్, కాంట్రాక్టర్లు కాంతారెడ్డి, సత్యనారాయణరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, కృష్ణమూర్తి, శ్రీరామిరెడ్డి, దివాకర్, బషీర్ అహ్మద్, గంగాధర్, వైజాగ్ రవి, నిజాముద్దీన్, శివప్ప, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

సీఎం సభ జయప్రదం చేయండి

రాయదుర్గంటౌన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి, రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని కళ్యాణదుర్గంలో శనివారం నిర్వహించే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన, బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం బహిరంగ సభకు రాయదుర్గం నియోజకవర్గం నుంచి రైతు సోదరులందరూ తరలిరావాలన్నారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు విచ్చేసి జయప్రదం చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజలు, రైతుల మంచి కోరే ప్రభుత్వమని, రైతు దినోత్సవం సందర్భంగా సీఎం సభలో రైతులకు పంట నష్టపరిహారం అందజేస్తారన్నారు. రాయదుర్గం నియోజకవర్గానికి రూ.36.25 కోట్ల పరిహారం రైతుల ఖాతాకు జమవుతుందన్నారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వ అండ

- రూ.21 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే విశ్వ

కూడేరు: ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. కూడేరు మండల పరిధిలోని జయపురానికి చెందిన సతీష్ కుమార్, ఎర్రిస్వామితో పాటు చోళసముద్రానికి చెందిన ఎర్రిస్వామి అనే రైతులు కొన్ని నెలల క్రితం ఆత్మహత్య చేసుకున్నారు. ఆ కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేందుకు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కృషి చేయగా.. ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం రూ.7 లక్షల చొప్పున మంజూరు చేసింది. శుక్రవారం విశ్వేశ్వరరెడ్డి అనంతపురంలోని తన స్వగృహంలో బాధిత రైతు కుటుంబాలకు చెక్కులను అందజేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి , వైఎస్సార్ సీపీ నేతలు కురుబ ఎర్రిస్వామి ఆంజనేయులు, ఎర్రిస్వామి, శంకర్‌రెడ్డి, మల్లేష్, శివకుమార్, శ్రీధర్, సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.



బాధిత రైతు కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

'జగనన్న సురక్ష'తో పేదలకు ప్రయోజనం

ఉరవకొండ(విడపనకల్లు)/బెళుగుప్ప: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పేదలకు ప్రయోజకరమని విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పవతి, జెడ్పీటీసీ హనమంతు అన్నారు. శుక్రవారం విడపనకల్లు మండలంలోని గడేకల్లులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మందికి పైగా అర్హులకు ధ్రువీకరణ పత్రాలను ప్రజాప్రతినిధులు, అధికారులు అందించారు. తహసీల్దార్ ఈరమ్మ, పార్టీ మండల కన్వీనర్ బసన్న, జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, సర్పంచ్ సుశీల, ఎంపీటీసీ ఓబుశేసు, ఉపసర్పంచ్ తిమ్మాపురం రాముడు, నాయకులు కరణం భీమిరెడ్డి, పంపాపతి, అంపయ్య, ప్రసాద్, చిన్నతిమ్మన్న పాల్గొన్నారు. అలాగే బెళుగుప్ప మండలంలోని దుద్దేకుంటలో సర్పంచ్ రత్నమ్మ అధ్యక్షతన ఎంపీడీఓ రామచంద్ర, డీటీ హుస్సేన్ పీరా, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో , కాలువపల్లిలో సర్పంచ్ ఎండీ పెద్దన్న అధ్యక్షతన తహసీల్దార్ ఓబుశేసు, హౌసింగ్ ఏఈ శివారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాలను నిర్వహించారు.

రైతులను దగా చేసింది టీడీపీనే

వజ్రకరూరు: రైతులను దగా చేసింది తెలుగుదేశం పార్టీనేనని, రుణమాఫీ పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు మోసం చేశారని, కేవలం ఉనికి కోసమే టీడీపీ నాయకులు రైతులపై కపట ప్రేమ చూపిస్తూ ఆందోళనలు చేస్తున్నారని జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని కమలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో రుణమాఫీ పేరుతో చంద్రబాబు రైతులు, మహిళలను నిలువునా మోసం చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలన్నారు.



మాట్లాడుతున్న అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి

తక్షణసాయం అందజేత

కంబదూరు: మండలంలోని మరిమాకులపల్లికి చెందిన తిమ్మరాయుడు మృతి చెందడంతో వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేల నగదును మృతుని భార్య తిమ్మక్కకు శుక్రవారం జెడ్పీటీసీ సభ్యుడు గుద్దెళ్ల నాగరాజు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గోవిందప్ప, శంకరప్ప, మూర్తి, గిరిప్రసాదరెడ్డి, దిలీప్‌కుమార్, రామప్ప, రవి, వలంటీర్లు పాల్గొన్నారు.

పశువుల అపహరణ

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పశువులను అపహరించారని గ్రామస్తులు తెలిపారు రైతులు బసప్ప, నాగేష్‌కు చెందిన ఒక ఆవు , ఒక గేదెను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి చోరీ చేశారు. ఘటనపై శుక్రవారం పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

వజ్రకరూరు: మండలంలోని చాబాల గ్రామానికి చెందిన వివాహిత గాయత్రి(20) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గాయత్రికి కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం నేమకల్లు సంగాల గ్రామానికి చెందిన సమీప బంధువు గాదిలింగతో మూడు నెలల క్రితం వివాహం జరిగింది. కొద్దిరోజుల క్రితం గాయత్రి పుట్టినిల్లు చాబాల గ్రామానికి వచ్చింది. శుక్రవారం ఉదయం తల్లిదండ్రులు పొలానికి వెళ్లడంతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు అక్కడకువెళ్లి మృతదేహాన్ని ఉరవకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పెళ్లి ఇష్టం లేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు మృతురాలి తండ్రి గాదిలింగ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రమేష్ తెలిపారు.

కందుల పంపిణీ

కూడేరు: మండలంలోని చోళసముద్రం సచివాలయ పరిధిలోని రైతులకు జాతీయ ఆహార భద్రతా పథకం ద్వారా ఉచితంగా కందులు మంజూరయ్యాయి. శుక్రవారం రైతు భరోసా కేంద్రం చైర్మన్ పెన్నోబులేసు అధ్యక్షతన ఏఓ విజయ కుమార్ రైతులకు ఎల్‌ఆర్‌జీ -52 రకం కందులను ఉచితంగా అందజేశారు ఆయన మాట్లాడుతూ వేరుశగనతో పాటు ఇతర పంటల సాగుకు ఆసక్తి చూపాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు గంగాధర్, ఎర్రిస్వామి, వీహెచ్‌ఏ గంగాధర్, వలంటీర్లు పాల్గొన్నారు.